06ATP27_06ATP27.qxd 12-05-2025 PM 10:51 Page 1



## ఏపిఓగా పదవీ బాధ్యతలు చేపట్టిన మంజునాథ్

అగళి, మే 12 ప్రభాతవార్త



పదవీ బాధ్యతలు చేపడుతున్న దృశ్యం

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నూతన ఏపిఓగా మంజునాథ్ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. పిడి నుంచి ఆదేశాలు రావడంతో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏపిఓ మాట్లాడుతూ.. కూలీలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ అడిగిన కూలీలకు పనులను కల్పిస్తామని తెలిపారు. కూలీలకు అన్యాయం లేకుండా యంత్రాలతో పని చేసే వారిపై గట్టి నిఘా ఉంచుతామని ఏపిఓ తెలిపారు. ఉపాధిహామీ పథకం ఉద్దేశ్యం వలసలను ఆపి కూలీలకు పనులను కల్పించడమే ధ్యేయమని అందుకు తగ్గట్టుగానే కూలీలకు పనులను కల్పిస్తామని తెలిపారు.

## తహశీల్దార్ డిఎస్ఓ లాగిన్‌లో ఉన్న రేషన్ కార్డుల పరిస్థితి ఏంటి

**- వందల మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుని ఏడాదైంది**

**- వాటిని రద్దు చేశాం.. కొత్తగా దరఖాస్తు చేసుకోండి : తహశీల్దారు**

అగళి, మే 12 ప్రభాతవార్త

గత సంవత్సరం క్రితం కొత్తరేషన్‌కార్డులు అవసరమైన వారు, కొత్తగా రేషన్ కార్డులో పేర్లు నమోదు చేయించుకునే వారు, ఉన్న రేషన్‌కార్డులో పేర్ల తొలగింపు లాంటి వాటి కోసం ఇబ్బడి ముబ్బడిగా సంవత్సరం క్రితం దరఖాస్తు చేసుకున్నారు. వారు ప్రస్తుతం తహశీల్దారు లాగిన్‌నుంచి డిఎస్ఓ లాగిన్‌లోకి దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు మారాయి. సదరు విషయమై ప్రభాతవార్త తహశీల్దారుతో వివరణ కోరగా, తహశీల్దారు లాగిన్ అంటే డిఎస్ఓ లాగిన్‌లో ఉన్నాయని, వాటిని కార్డులుగా ఇవ్వలేక పై అధికారులు రద్దు చేశారని, డిఎస్ఓ లాగిన్‌లో ఉన్నవారు మరల కొత్తగా రేషన్‌కార్డుల కోసం మార్పులు చేర్పుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని తహశీల్దారు సుబ్బారావు తెలిపారు. 14వ తేది నుంచి సచివాలయంలో డిఎస్ఓ లాగిన్‌లో ఉన్నవారు అవి రద్దయ్యాయి, కావున కొత్తగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇలాంటి వారు మండల వ్యాప్తంగా వందల కొద్ది ఉన్నారని, తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని, పేదలకు న్యాయం చేస్తామని, కార్డులు అందిస్తామని తహశీల్దారు సుబ్బారావు తెలిపారు.

## భారత మాత ముద్దు బిడ్డ.. మురళి నాయక్‌కు కాంగ్రెస్ నేతలు నివాళ్ళు

గోరంట్ల మే 12 ప్రభాతవార్త



మురళి చిత్ర పటానికి నివాళ్ళు అర్పిస్తున్న నేతలు

పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో వీరోచితంగా పోరాడి అణువుల బాసిన భరతమాత ముద్దు బిడ్డ మురళి నాయక్ తల్లిదండ్రులను పరామర్శించి అనంతరం మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు విజయ జ్యోతి మరియు పులివెందుల కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ ధ్రువరెడ్డి, ప్రొద్దుటూరు కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాషా, సత్య సాయి జిల్లా అధ్యక్షులు ఎం.హెచ్ ఈనాయుతుల్లా పెనుకొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పాలసముద్రం నరసింహులు రాగి మాకులపల్లి నరసింహులు మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళికి నివాళ్ళు అర్పించేందుకు నేడు కల్లి తండాకు జగన్ రాక

**జగన్ పర్యటన ను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు చరణ్ రెడ్డి పిలుపు.**

గోరంట్ల మీ 12 ప్రభాత వార్త



సమావేశంలో మాట్లాడుతున్న చరణ్‌రెడ్డి.

గోరంట్ల మండ లం కల్లి తాండ కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రానున్నట్లు వైసీపీ సీనియర్ నేత మాజీ మంత్రి ఉషశ్రీ భర్త చరణ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం గోరంట్ల పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ శ్రేణులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లి తాండాలో వీరజవాన్ మురళినాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి దానికి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి విచేస్తున్న సందర్భంగా మండలంలోని ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వీరనారాయణరెడ్డి, పట్టణ కన్వీనర్ మేధర శంకర తో పాటు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భారీ ర్యాలీ

గుడిబండ మే 12 ప్రభాతవార్త



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

భారత్ పాకిస్తాన్ సరిహద్దుల్లో వీరోచితంగా పోరాడి దేశం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి చివరకు ప్రాణాలు వదిలిన భరతమాత ముద్దు బిడ్డ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మండల కేంద్రంలో సర్పంచ్ కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజలు ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ మురళి నాయక్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే దేశ సరిహద్దులోఆపరేషన్ సింధూర్ లో భాగంగా 14 మంది ఉగ్రవాదులను తుద ముట్టించి చివరకు అసువులు బాసిన గోరంట్ల మండలం కల్లితాండకు చెందిన మురళి నాయక్ ఎంతో ధైర్య సాహసాలతో పోరాడి చివరకు పాకిస్తాన్ ముష్కరుల చేతిలో మృతి చెందడం చాలా బాధాకరమని మురళీ నాయక్ దేశం కోసం చేసిన త్యాగం వృధా కాదని దేశంలోని ఎంతోమంది యువతకు ఆయన స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అమరవీరుడు మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నుండి అన్ని రాజకీయాల పార్టీల నాయకులు, మహిళలు భారీగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వనజాశశిధర్, వైకాపా మండల కన్వీనర్ డిఎల్ యంజారేగౌడ్, మాజీ ఎంపిపి ఎల్కె నరసింహప్ప, బిహెచ్ రాయుడు, ఎస్ఆర్ నాగరాజు, బంజారా సంఘం రాష్ట్ర కార్యదర్శి గిరిధర్, లాయర్ నాగరాజు, దళిత నాయకులు బసవరాజు నరసయ్య, లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు మంజునాథ్, నటరాజ్, హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## 15న మంత్రి నారా లోకేష్ గుత్తికి రాక

గుత్తి, మే 12 ప్రభాతవార్త



టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఈ నెల 15న గుత్తికి రానున్నట్లు టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ తెలిపారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ మాసినేని స్కూల్ పక్కన ఉన్న మైదానంలో 15న కార్యకర్తలతో సమావేశం అవుతారని తెలిపారు. రాత్రి గుత్తిలోనే ఉంటారన్నారు. తదుపరి 16న మండలంలోని బేతాపల్లి గ్రామంలో సోలార్ విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు భూమి పూజ చేస్తారని ఆయన వివరించారు. ఈ మేరకు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## కార్మిక సంక్షేమ సంఘం బోర్డు చైర్మన్‌గా వెంకట శివుడు యాదవ్

గుత్తి, మే 12 ప్రభాతవార్త



చైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం బోర్డ్ చైర్మన్ గా గుంతకల్లు నియోజకవర్గం గుత్తికి చెందిన వెంకట శివుడు యాదవ్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం ఆయన స్వగృహంలో పెద్ద ఎత్తున అభిమానులు ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల కన్వీనర్ సుధాకర్ నాయుడు, పట్టణ మాజీ అధ్యక్షుడు నరేంద్ర చౌదరి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంజన్ ప్రసాద్, బోర్వెల్ నాగరాజు, మల్లికార్జున నాయుడు, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ నగదాని సత్య, అశోక్, పులికొండ తో పాటుగా పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ పదవి కేటాయించినందుకు అధిష్టానానికి, సహకరించిన మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సంక్షేమానికై తాను చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా భీమిరెడ్డి జన్మదిన వేడుకలు

వజ్రకరూరు మే 12 ప్రభాతవార్త



కేకులు కట్ చేసిన భీమిరెడ్డి అభిమానులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

అనంతపురము జిల్లా ఖోఖో కమిటీ అధ్యక్షులు, వై.యస్. ఆర్.సి.పి యువనేత వై భీమ్ రెడ్డి పుట్టి నరోజు సందర్భంగా సోమవారము మండలంలోని కొనకొండ్ల గ్రామంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వై.యస్.ఆర్.సి.పి నాయకులు, గ్రామపెద్దలు అభిమానులు ముందుగా భారీ కేక్‌కట్‌చేసి యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. యువనేత వై భీమ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానములో భీమా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. అనంతరం వక్తలు మాట్లుడుతూ శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్, యం.యల్.సి.వై. శివరామరెడ్డి గారి తనయుడు వై భీమ్‌రెడ్డి మంచికి మారుపేరుగా ఉన్నారని, తండ్రికి తగ్గ తనయుడని కొనియాడారు. అయన ఇలాంటి జన్మదినాలను మరెన్నో జరుపుకోవాలని, రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. వై.యస్.ఆర్.సి.పి యువనేత వై భీమ్ రెడ్డి గారి సూచనల మేరకు టోర్నమెంటును దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్‌మురళినాయక్‌కు అంకితమిస్తున్నట్టు ప్రకటించారు. భారత్ మాతాకీ జై, మురళి నాయక్ అమర్ రహే అనే నినాదాలు చేసారు. టోర్నమెంటు 20 రోజులు పాటు కొనసాగుతుందన్నారు ఇందులో 78 జట్లు పేర్లు నమోదు చేసుకున్నయని నిర్వాహకులు తెలిపారు. టోర్నమెంట్ విజేతగా నిలిచిన జట్టుకు 40 వేల రూపాయలను రెండో స్థానంలో నిలిచిన జట్టుకు 20వేల రూపాయల నగదును బహుమతిగా అందజేయనున్నట్లు తెలిపారు టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో మాజీ ఎంపీపీలు రామచంద్ర, రమణారెడ్డి, కొనకండ్ల మాజీ సర్పంచ్ ఉన్నం మారుతి, ఎంపీటీసీలు పాపన్న, మునయ్య, జరుట్ల రాంపురం సర్పంచ్ తిరుపాల్, వైఎస్ఆర్సిపి నాయకులు నంచర్ల లాలెప్ప, హోతూరు దేవేంద్ర ,మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ శ్రీలేఖ, గుంతకల్లు బోయ తిమ్మప్ప మరియు గ్రామస్తులు, వైఎస్ఆర్సిపి అభిమానులు, నాయకులు, భారీఎత్తున పాల్గొన్నారు. టోర్నమెంట్ ఆర్గనైజర్లు ది.లి. హరి, తి.హరికృష్ణ, దినేష్, లోకేష్, ఆకుల రాజా, శివ, రాజశేఖర్ యాదవ్, చుక్కా రామంజి, బ్రహ్మయ్య, గాలెక్క గారి సురేష్, కందనాతి దేవేంద్ర, గోపాలకృష్ణ, హరి, కేబీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలో ఉచిత ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

వజ్రకరూరు మే 12 ప్రభాతవార్త



ఎంఈఓటు తిమ్మప్ప

ప్రైవేటు పాఠశాలలో ఒకటవ తరగతి చదువుకోవడానికి విద్యార్థులు ఉచిత ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ 2 తిమ్మప్ప తెలిపారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాహక్కు చట్టం ప్రకారం అన్ని ప్రైవేటు పాఠశాలల్లో 25 ఉచిత సీట్లను కేటాయించిందన్నారు ఆ ఆసక్తి కలిగిన విద్యార్థులు తల్లిదండ్రులు మే 15 లోపు దరఖాస్తులను గ్రామ అవార్డు సచివాలయాలలో కానీ ఎంఈఓ కార్యాలయంలో కానీ అందజేయాలన్నారు లాటరీ పద్ధతిలో పాఠశాలను కేటాయించడం జరుగుతుంది అన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**లక్షకు పైగా విలువచేసే 24 బాక్సులు, కారు స్వాధీనం, కేసు నమోదు.**

గోరంట్ల మే 12 ప్రభాతవార్త

కర్ణాటక రాష్ట్రం నుంచి ఆంధ్ర సరిహద్దు దాటి రవాణా అవుతున్న అక్రమ మద్యాన్ని ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించి లక్షకు పైగా విలువచేసే మద్యన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సృజన బాబు తెలిపారు. జిల్లా ఎక్సైజ్ అధికారి గోవింద్ నాయక్ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం గోరంట్ల మండలంలోని కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన కోరేవాండ్లపల్లి క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇండికా కారులో 24 బాక్స్ ల్లోని 1 లక్ష 8 వేలు విలువచేసే కర్ణాటక మధ్యాన్ని పట్టుకున్నట్లు వారు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.



ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్న మద్యం

## దరూరు పుల్లయ్య మరణం రాయలసీమకు తీరని లోటు

**-ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి**

**-బళ్లారికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళి**

ఉరవకొండ, మే 12 ప్రభాతవార్త



మాజీ ఎంపీ దరూరు పుల్లయ్య భౌతిక కాయంవద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

మాజీ ఎంపీ దరూరు పుల్లయ్య మరణం రాయలసీమకు తీరని లోటని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. దరూరు పల్లయ్య గుండెపోటుతో మృతి చెందారని తెలియగానే ఆయన వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి హుటాహుటిన కర్నాటక రాష్ట్రంలోని బళ్లారికు వెళ్లి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి తనయుడు దరూరు రమేష్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ దరూరు పుల్లయ్య కృష్ణా జలాల మళ్లింపుతోనే కరువు పీడిత రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని ప్రజాతంత్ర శక్తులతో కలిసి ఎన్నో పోరాటాలు నిర్వహించారన్నారు. అనంతపురం నగరంలో ఏపీ లైటింగ్స్ పరిశ్రమను స్థాపించి ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారన్నారు. రెండు సార్లు ఎంపీగా గెలిచి అనంతపురం పార్లమెంటును ప్రగతి పథాన నడిపించడంపాటు, అనంతపురం జిల్లా ఎడారి కాకుండా కాపాడటానికి ఎంతో కృషి చేశారన్నారు. సిద్ధాంతాలు వేరైనా జిల్లా అభివృద్ధి కోసం పార్టీలు పక్కనబెట్టి కమ్యూనిస్టు పార్టీ యోధుడు వి.కె.ఆదినారాయణరెడ్డితో కలిసి పనిచేశారన్నారు. వి.కె మరణానంతరం వి.కె.ట్రస్టు ఏర్పాటు చేయడంతోపాటు ఆయన పేరుతో వి.కెట్రస్టు భవననిర్మాణానికి కృషి చేశారని కొనియాడారు. ఆయన తనయుడు దరూరు రమేష్ వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామసర్పంచుగా గ్రామాభివద్ధికి ఎంతో కృషిచేశారన్నారు. దరూరు పుల్లయ్య మరణంతో నీతి, నిజాయితీ, నిబద్ధత కల్గిన ఒకతరం అంతరించిందని వారు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.అశోక్‌కుమార్, మూలగిరిపల్లి ఓబన్న, ఆమిద్యాల రాజేష్, నరేష్‌కుమార్ తదితరులు ఉన్నారు. కాగా అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి నేత కె.వి.రమణ దరూరు పుల్లయ్య మృతికి ఒకప్రకటనలో సంతానం తెలిపారు.

## ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం.

**ప్రథమ ఇంటర్ లో97, మంది, ద్వితీయ ఇంటర్ లో 25 మంది విద్యార్థులు గైర్హాజరు.**

కొత్తచెరువు మే 12 ప్రభాతవార్త



కదిరి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డిఐఈఓ, పరీక్ష పర్యవేక్షణ కమిటీ సభ్యులు దృశ్యం.

నత్యసాంయి జిల్లావ్యాప్తంగా ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. జిల్లావ్యాప్తంగా ఉదయం జరిగిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలో 2022 మంది విద్యార్థులకు గాను ,1925 మంది విద్యార్థులు పరీక్షకి. హాజరు అయ్యారు. 97 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. మధ్యాహ్నం జరిగిన ద్వితీయ సంవత్సర పరీక్షలో 417మంది విద్యార్థులు గాను ,392 మంది విద్యార్థులు హాజరు అయ్యారు 25 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. కదిరి పట్టణంలోని మూడు పరీక్షా కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సయ్యద్ మోలా మరియు జిల్లా పరీక్ష పర్యవేక్షణ కమిటీ సభ్యులు రామరాజు మరియు చెన్నకేశవ ప్రసాద్ పరిశీలించారు.

## వైభవంగా పేలుబండ రంగనాథ స్వామి రథోత్సవం

అమరాపురం మే 12 ప్రభాతవార్త



రథోత్సవ దృశ్యం



స్వామివారి ఉత్సవమూర్తి

మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన పేలుబండ రంగనాథ స్వామి బ్రహ్మరథోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా భక్తుల కోలాహలం మధ్య జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగ స్వామివారి రథోత్సవ వేడుకలు సందర్భంగా ఉత్సవమూర్తిని కొండపై నుండి గ్రామ సమీపంలోకి మేళతాళాల మధ్య భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమానికి భక్తులు అత్యధిక సంఖ్యలో ఆంధ్ర ,కర్ణాటక ప్రాంతం నుంచి అత్యధిక అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. అర్చకులు శ్రీనాథ్ బట్టర్ ఆధ్వర్యంలో బ్రహ్మరథోత్సవం నందు ఉత్సవమూర్తిని ప్రతిష్టాపన చేశారు. అనంతరం భక్తులు హరినామస్మరణ చేస్తూ బ్రహ్మరథోత్సవాన్ని లాగారు. భక్తులు మొక్కుబడిగా బెల్లం అరటి పండ్లు బురుగులను రథోత్సవానికి విసిరారు. సిరా పట్టణానికి చెందిన చంద్ర రైస్ మిల్ వారి ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పేలుబండ గ్రామ ప్రజలు పాల్గొని స్వామివారి సేవలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు

## ఆంజనేయ స్వామి దేవాలయంలో విశేష పూజలో మాజీ ఎమ్మెల్సీ



దేవాలయం లో విశేష పూజలు దృశ్యం

అమరాపురం మే 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని వలస గ్రామపంచాయతీ నడవడం గ్రామంలో నూతన ఆంజనేయ స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో సోమవారం మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పాల్గొని ఆంజనేయస్వామికి విశేష పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, శివ రుద్రప్ప, టిడిపి యువనాయకులు రఘు, అగ్రహారం నవీన్, నాగోనపల్లి మంజునాథ్, కదిదాసనహట్టి కాంతరాజు, నాగరాజు, డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, తమ్మదేపల్లి హనుమంతరాయ ,మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, ఆయకట్టు సంఘం అధ్యక్షులు గురు సిద్ధప్ప, తిప్పేస్వామి, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, రవి ,నిరంజన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నప్ప, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు విద్యాసాగర్, నరసింహమూర్తిలు విచ్చేసిన ప్రముఖులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రూ.లక్ష విలువ చేసేకర్ణాటక మద్యం పట్టివేత

**కారు స్వాధీనం, ముద్దాయి అరెస్ట్ ఎక్సైజ్ ఎస్పీ గోవింద నాయక్**



పట్టుబడ్డ కర్ణాటక మద్యం, కారుతో ఎక్సైజ్ ఎస్పీ గోవింద నాయక్ ,సిఐ సృజన బాబు వారి సిబ్బందిబ

పెనుకొండ మే 1 2 ప్రభాతవార్త

పెనుకొండ ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ పరిధిలో గోరంట్ల మండలంలోని కోరేవాండ్లపల్లి క్రాస్ వద్ద సోమవారం ఎక్సైజ్ పోలీసులు నిర్వహించిన దాడులలో1,08,000 రూపాయల విలువ చేసే 24 బాక్సుల కర్ణాటక మద్యం పట్టుకున్నట్లు ఎక్సైజ్ ఎస్పీ గోవింద నాయక్ తెలిపారు. కర్ణాటకలోని బాగేపల్లి నుండి కారులో తీసుకొస్తున్న మద్యంతోపాటు కారును స్వాధీన పరచుకొని, కదిరి పట్టణం ఎస్సీ కాలనీకి చెందిన కారు డ్రైవర్ ఆంజనేయులు అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. దాడులలో ఎక్సైజ్ సీఐ సృజన బాబు ఎస్ఐలు రాముడు రాజశేఖర్‌లు హెడ్‌కానిస్టేబుల్‌లు జనార్ధన్ సల్మాన్ రాజు రమేష్ లు కానిస్టేబుల్స్ హరి ఈశ్వర్‌లు పాల్గొన్నారన్నారు.

## 20వ తేదీలోగా భూసార పరీక్షలు పూర్తి చేయాలి

**-ఆర్ఎస్‌కే సిబ్బందితో సమీక్షలో ఏవో జి.శుభకర్**



సమీక్ష నిర్వహిస్తున్న మండల వ్యవసాయాధికారి జి.శుభకర్

ఉరవకొండ, మే 12 ప్రభాతవార్త

ప్రతి గ్రామానికి 60 చొప్పున భూసార పరీక్షలను మంజూరు చేయడం జరిగింది రైతుల సమక్షంలో పరీక్షలు పూర్తి చేసి మండల కేంద్రానికి పంపించాలని మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ సూచించారు. పట్టణంలోని రైతు సేవా కేంద్రంలో సోమవారం మండలంలోని రైతు సేవా కేంద్రాల సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో జి.శుభకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీలో పురోగతిని గ్రామాల వారిగా విశ్లేశించి వెనుకబడిన గ్రామాల సిబ్బందిని హెచ్చరిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అన్నదాత సుఖీభవ పథకంపై పూర్తిస్థాయి అవగాహనను క్షేత్రస్థాయి సిబ్బందికి కల్పించి ప్రజాప్రతినిధులకు ఈ పథకాన్ని వర్తింప చేయకుండా గ్రామస్థాయిలోనే నిలువరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఏఈవో భరత్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఆధ్వర్యంలో నీటి చలివేంద్రం ఏర్పాటు

**-దివంగతులైన వై.భీమరెడ్డి, వై.లలితమ్మ, వై.ఉమాదేవి జ్ఞాపకార్థం ఏర్పాటు**

ఉరవకొండ, మే 12 ప్రభాతవార్త



వైఎస్సార్ విగ్రహం కూడళిలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైన నీటి చలివేంద్రంవద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు

ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివ రామిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉరవకొండ పట్టణంలో తాగునీటి చలివేంద్రం ఏర్పాటైంది. స్థానిక దివంగత వైఎస్సార్ విగ్రహం కూడళిలో ఏర్పాటు చేసిన నీటి చలివేంద్రాన్ని ఎమ్మెల్సీ వర్గీయులైన వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత మాజీ ఎమ్మెల్యే వై.భీమరెడ్డి, వై.లలితమ్మ, వై.ఉమాదేవిల జ్ఞాపకార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవి ఎండలు రోజురోజుకు పెరిగిపోయి వివిధ పనుల నిమిత్తం బస్టాండ్ ప్రాంతానికి వచ్చే ప్రజలకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత సీడీపీవో ఎం.రామాంజినమ్మ, నాయకులు యం.రామాంజినేయులు, బ్రహ్మసాయి చంద్ర, ముష్టూరు ఎర్రిస్వామి, యం.వన్నప్ప, కె.పురుషోత్తం, బి.పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నర్సుల దినోత్సవం

**-ప్రభుత్వాసుపత్రిలో నర్సులకు ఘన సన్మానం, జ్ఞాపికల అందజేత**



సన్మానం అందుకున్న నర్సులతో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

ఉరవకొండ, మే 12 ప్రభాతవార్త

ఉరవకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నర్సుల దినోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమానికి వైద్యులు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తొలుత ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆసుపత్రిలోని నర్సులను షాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ నర్సులు జన్మనిచ్చిన అమ్మతో సమానంగా రోగులకు సేవలు అందిస్తున్నారని వైద్య రంగంలో రోగి కోలుకోవడంలో నర్సులు పాత్ర ఎంతో కీలకమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్సు శశిరేఖ, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు యం.సి.జయకృష్ణ, కార్యదర్శి బి.నగేష్, కోశాధికారి హెచ్.జాబీర్, ప్రతినిధులు యేళ్ళ ప్రభాకర్‌నాయుడు, టి.గణేష్‌బాబు, బి.గంగాధర్, బి.శ్రీరాములు, మిడతల చంద్రమౌళీ పాల్గొన్నారు.

## గుడిబండ ఎంపిడిఓ గా కేశవరెడ్డి

గుడిబండ మే 12 ప్రభాతవార్త



ఎంపిడిఓ కేశవరెడ్డి


మండల ఎంపిడిఓ గా కేశవరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు ఈయన ఒడి చెరువు మండలంలో డిప్యూటీ ఎంపిడిఓ గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొంది గుడిబండ మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మండల ప్రజలు సహకరించాలని కోరారు.

09ATP27_09ATP27.qxd 12-05-2025 PM 10:52 Page 1



## శుభకార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంఎల్ఏ సుధాకర్

గుడిబండ మే 12 ప్రభాతవార్త


చిన్నారిని ఆశీర్వదిస్తున్న మాజీ ఎంఎల్ఏ

మండల పరిధిలోని కొంకల్లు గ్రామంలో సీనియర్ పాత్రికేయులు శివన్న కుమార్తె ఓణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంఎల్ఏ సుధాకర్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని బాలికల చదువుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డిఎల్ యంజారేగౌడ్, సర్పంచ్లు కరుణాకర్ గౌడ్, అశ్వత్, కవితాఓబన్న, మాజీ ఎంపీపీ ఎల్కొ నరసింహప్ప, ఎంపిటిసి వనజాశశిధర్, సీనియర్ పాత్రికేయులు షబ్బీర్, బిహెచ్ రాయుడు, అమారాపురం తిమ్మప్ప, నాగరాజు, శ్రీధర్, రాజకుమార్, తిప్పేస్వామి, శివరాజ్ వైకాపా నాయకులు దాసరపల్లి శివన్న, గుడ్డదహాళ్ళి నాగరాజు, రంగధామప్ప తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఉత్సవాలలో పాల్గొన్న పలువురు ప్రముఖులు...!

ధర్మవరం, మే 12,(ప్రభాతవార్త)

ధర్మవరంలో హంపి పిఠాదిపతి విరూపాక్ష విద్యారణ్య స్వామి ఒక ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, ఈయన చారిత్రక విజయనగర సామ్రాజ్య రాజధాని హంపి పీఠాధిపతి. ఈయన హంపి పీఠాధిపత్యాన్ని అధిరోహించారు. ఈయన హిందూ ధర్మ రక్షణ కోసం పాటుపడుతున్నారు. ఈయన నూతన దేవాలయాల నిర్మాణ సమయంలో లేదా దేవాలయాల సందర్శన సమయంలో ఆధ్యాత్మిక సందేశాలు ఇవ్వటం, హిందూ ధర్మం యొక్క గొప్పతనాన్ని చాటిచెప్పడం, దేవాలయాల యొక్క గొప్పతనాన్ని చాటిచెప్పడం, దాని వలన మునుపు కలిగిన ప్రయోజనాలను వివరించటం, హిందూ ధర్మాన్ని పాటించకపోవడం వలన ప్రజలు ఏవిధంగా నష్టపోతున్నారో తెలియచెప్పటం వంటి అనేక అంశాలను ఆలయ ప్రాంగణంలో ఈయన వివరిస్తారు. దేవాలయాల నిర్మాణ సమయంలో హోమం నిర్వహించడం, యంత్ర స్థాపన చేయడం, ధ్వజస్తంభ స్థాపన చేయడం, విగ్రహ స్థాపన చేయడం, బలిపీఠం స్థాపన చేయడం, కలశ స్థాపన చేయడం, విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట చేయడం వంటి ప్రముఖ పనులను ఈయన నిర్వహిస్తారు.

## గ్రామీణ ప్రాంతాల్లో సాంప్రదాయ పోటీలను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది

- ఎద్దుల పోటీలు పాత సంస్కృతులను గుర్తుచేస్తాయి..
- ఉప్పరపల్లి గ్రామంలో ఎద్దుల పోటీలను ప్రారంభించిన పరిటాల శ్రీరామ్ - పాలవేరు వీరనాగమ్మ అమ్మవారిని దర్శించుకున్న శ్రీరామ్

ధర్మవరం, మే12,(ధర్మవరం)

గ్రామీణ ప్రాంతాల్లో కనిపించే సాంప్రదాయ పోటీలు.. ఇటీవల తగ్గిపోతున్నాయని మన సంస్కృతిని తెలిపే విధంగా ఇలాంటి పోటీలు జరగాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. అనంతపురం సమీపంలోని ఉప్పరపల్లి గ్రామంలో శ్రీ పాలవేరు వీరనాగమ్మ ఉత్సవాల్లో శ్రీరామ్ పాల్గొన్నారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆతర్వాత ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎద్దుల పోటీలను శ్రీరామ్ ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి ఎద్దుల జతలు తరలివచ్చాయి. ఈ పోటీలను వీక్షించేందుకు పెద్ద ఎత్తున జనం తరలి రావడంతో సందడి వాతావరణం కనిపించింది. ఉత్సాహంగా పరుగులు తీస్తున్న ఎద్దులను చూసి యువత ఈలలు, కేకలు వేస్తూ కనిపించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గతంలో ఏ పండుగ జరిగినా సాంప్రదాయ పోటీలు గ్రామాల్లో కనిపించేవని. కానీ ఇటీవల అలాంటివన్నీ అంతరించిపోతున్నాయన్నారు. వ్యవసాయంలో సాంకేతికత అవసరమైనప్పటికీ ఎద్దులు, ఆవుల ప్రాముఖ్యత కూడా అంతే ఉందని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు. ఎద్దుల పోటీలను నిర్వహించడం ద్వారా వాటి ప్రాముఖ్యత కూడా తెలియజేసినట్టవుతుందన్నారు. ఈ పోటీలను నిర్వహించిన శ్రీనివాస్ రెడ్డిని పరిటాల శ్రీరామ్ ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ పాలవేరు వీరనాగమ్మ ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రధాన కూడలిలో ఉన్న విగ్రహాలను తొలగించి మరోచోట ఏర్పాటు చేయండి


కొత్తచెరువు ప్రధాన రహదారుల్లో ఉన్న విగ్రహాలు మరోచోటకి మార్చాలని ఎస్.శివప్రసాద్ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు.

కొత్తచెరువు మే 12 ప్రభాతవార్త

కొత్తచెరువు మండల కేంద్రంలో ఉన్న వివిధ రాజకీయ నాయకులు, కుల సంఘ నాయకులు విగ్రహాలు నడిరోడ్డుపై ఉండడంతో పెను ప్రమాదాలు జరుగుచున్నవి ఆ విగ్రహాలను తొలగించి మరోచోట ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజా సమస్యల ఫిర్యాదుల వేదిక (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కి కొత్తచెరువు వార్డ్ మెంబర్ సాలమ్మ గారి శివప్రసాద్ వినతి పత్రంద్వారా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్. శివప్రసాద్‌మాట్లాడుతూ ఈ విగ్రహాలు ఏర్పాటు చేయడం తో రోడ్లు ఇరుకుగా మారడం జరిగింది రోడ్లు వెడల్పు చేయకపోవడం వల్ల పలు ప్రమాదాలు జరుగుచు న్నాయని ప్రజల వాపోతున్నారు కాబట్టి ప్రధాన రహదారి కూడలిలో ఉన్న విగ్రహాలను తొలగించి మరోచోట ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు ఈ విగ్రహాల వల్ల వాహనాల రాకపోకలకు వాహనదారులకు పలువురికి తీర్వ ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతున్నది కాబట్టి అధికారులు ఇప్పటికైనా స్పందించి కూడలిలో ఉన్న విగ్రహాలను తొలగించి, మరోచోటకు మార్చేలా, అలాగే రోడ్లు వెడల్పు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు

## ఉపాధికూలీలకు ఉచితంగా బియ్యం పంపణీ

బుక్కరాయసముద్రం మే 12 ప్రభాతవార్త


ఉపాదికూలీలకు బియ్యంను పంపిణీచేస్తున్న ఎంపీపీ సునీత

పంచాయితీ పరిదిలోని గాంధీనర్ కాలనిలో సోమవారం ఉపాధికూలి పనులకు వెళ్ళే మహిళలకు టిడిపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వరికూటి కుళ్ళాయప్ప ఆధ్వర్యంలో 5 కిలోల సన్నబియ్యం, కూరగాయలు, మజ్జిగా, వాటర్‌బాటిల్‌ను ఎంపీడిఓ సాల్మాన్‌రాజ్, ఎంపీపీ దాసరి సునీత చేతులమీదుగా 25మంది కూలీలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు బుల్లే నారాయణస్వామి, ఎపిఓ సుజాత ఉపాధికూలీలు తదితిరులు పాల్గొన్నారు.

## గోరంట్లలో శ్రీనివాస షాపింగ్ మాల్ అగ్నికి అహుతి

- రూ,20 లక్షల కు పైగా ఆస్తి నష్టం
- సిఐ శేఖర్ చొరవతో ఎలాంటి ప్రాణ నష్టం లేకుండా చర్యలు- ఎక్కడ కనిపించని ఫైర్ సేఫ్టీ అధికారులు
-ఆ శాఖ అధికారుల చేతివాటం తోనే అడ్డగోలు అనుమతులు ఇచ్చారా..??


అగ్నికి ఆహుతి అవుతున్న షాపింగ్ మాల్.

గోరంట్ల మే 12 ప్రభతవార్త

పట్ట పగలు మిట్ట మధ్యాహ్నం అందరూ చూస్తుండగానే కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన ప్రమాదంలో కేవలం 20 నిమిషాల్లో రూ, 20 లక్షల విలువ చేసే బట్టలు అగ్గి కి బుగ్గి అయిన సంఘటన గోరంట్ల పట్టణ నడిబొడ్డున సోమవారం మిట్ట మధ్యాహ్నం చోటు చేసుకుంది. పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న శ్రీనివాస షాపింగ్ మాల్ లో సోమవారం మధ్యాహ్నం ఒకసారిగా అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో దుకాణంలోని దాదాపు 20 లక్షల విలువచేసే రెడీమేడ్ బట్టలు అందరూ చూస్తుండగానే నిమిషాల్లోనే అగ్గికి బూడిద అయ్యాయి. ప్రమాద ఘటనను గుర్తించిన స్థానిక సీఐ బోయ శేఖర్ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని మంటలు ఆర్పడానికి విశ్వ ప్రయత్నం చేస్తూ ట్యాంకర్ ల ద్వారా నీరు వేద జల్లినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అయితే ఫైర్ ఇంజన్ కు సమాచారం ఇచ్చినప్పటికీ అది వచ్చే సమయానికి పూర్తిగా బట్టల దుకాణం అగ్నికి ఆహుతి ఐ నేలమట్టం అయింది. పట్టణ నడిబొడ్డున పోలీస్ స్టేషన్ ఎదురుగా ఏర్పాటుచేసిన ఈ భారీ షాపింగ్ మాల్ కు నాలుగు వైపులా రోడ్లు ఉండడంతో అక్కడ వ్యాపించిన మంటలు పక్క నివాస ప్రాంతాలకు వ్యాపించడానికి అవకాశం లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు అయింది. ఫైర్ అనుమతుల మంజూరులో చేతివాటం ..?? పట్టణ నడి బొడ్డున ఇంత భారీ స్థాయిలో షాపింగ్ మాల్ ఏర్పాటు చేసినప్పటికీ ఎలాంటి ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు లేనప్పటికీ సంబంధిత ఫైర్ సేఫ్టీ అధికారులు అనుమతులు మంజూరు చేయడంలో భారీ ఎత్తున ముడుపుల అందినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కరెంటు షార్ట్ సర్క్యూట్ జరిగిన సమయంలో షాపింగ్ మాల్ లో అనేకమంది సిబ్బంది విధి నిర్వహణలో ఉన్నారని అదృష్టం కొద్ది అందరూ క్షణాల్లో బయటపడ్డారని, సిబ్బంది బయటకు రావడంలో కొంచెం ఆలస్యమే ఉంటే పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరిగేదని స్థానికులు చర్చించుకుంటున్నారు. తమిళనాడు ప్రాంతానికి చెందిన కొందరు స్థానికంగా ఓ పోలీస్ శాఖ సంబంధించిన వ్యక్తి పేరిట లైసెన్సులు పొంది భారీ స్థాయిలో షాపింగ్ మాల్ ఏర్పాటు చేసి వ్యాపారం ప్రారంభించారని, అయితే ఆ సందర్భంలో స్థానిక వ్యాపారుల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చి పంచాయితీ అప్పట్లో పోలీస్ స్టేషన్ చేరింది. ఐతే షాపింగ్ మాల్ నిర్వాహకులు పలు శాఖల అధికారుల రూపాయకారి సహకారంతో స్థల యజమాని మరియు తమిళనాడు వ్యాపారులు, పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఒక వ్యక్తి లు ప్రెస్టేజ్ గా తీసుకొని కొందరు సంబంధిత అధికారులకు ముడుపులు ముట్ట చెప్పి ఈ షాపింగ్ మాల్ ఏర్పాటు చేశారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ మంటలు వ్యాపించిన నేపథ్యంలో సమీప నివాసాలకు ఏర్పాటు చేసుకున్న అనేక విద్యుత్ వైర్లకు మంటలు వ్యాపించడంతో ఒక్కసారిగా ఆ ఇంటి యజమానులు ఆందోళనకు గురయ్యారు.

## పీఎస్ఎఫ్ఐ ఆర్గనైజింగ్ కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు

-కమిటీ అధ్యక్షులుగా హిరణ్య, కార్యదర్శి భాస్కర్

ఉరవకొండ, మే 12 ప్రభాతవార్త



పీఎస్ఎఫ్ఐ నూతన కమిటీ బాధ్యులు

పీఎస్ఎఫ్ఐ అనంత పురం జిల్లా ఆర్గనైజింగ్ కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులుగా హిరణ్య, కార్యదర్శిగా భాస ్కర్, కమిటీ సభ్యులుగా ప్రిన్స్, శివను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు లేవని, పదుల సంవత్సరాలు గడుస్తున్నా అద్దె భవనాల్లో వేలు, లక్షలు అద్దెలు చెల్లిస్తూ నిర్వహిస్తున్నారని వాపోయారు. వెంటనే సొంత భవనాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు మౌళిక వసతులు మెరుగపర్చాలని కోరారు. ఉరవకొండలో కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు జరుగుతున్నాయని విద్యను వ్యాపారంగా మార్చి వేలాది రూపాయలు డొనేషన్లు వసూళు చేస్తూ, పుస్తకాలు, స్టేషనరీ సామాగ్రిని విక్రయిస్తున్నారని వాపోయారు. అయినా మండల విద్యాధికారి పట్టనట్లు వ్యవరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## అనంత బయోటెక్నాలజీలలో లాంగ్ టర్మ్ ఇంటర్న్‌షిప్ స్టైఫండ్‌కు ఎస్ఎస్‌బిఎన్ విద్యార్థులు ఎంపిక

అనంతపురం న్యూటౌన్, మే 12 ప్రభాతవార్త


ఎంపికైన విద్యార్థులతో కళాశాల ప్రతినిధులు

అనంతపురంలోని సోములదొడ్డిలో ఉన్న అనంత బయోటెక్నాలజీస్, బయోటెక్నాలజీ రంగంలో విద్యార్థులకు ఆచరణాత్మక అనుభవాన్ని అందించే లక్ష్యంతో లాంగ్ టర్మ్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొనడానికి 29 మంది ఎస్ఎస్‌బిఎన్ విద్యార్థులు ఎంపిక చేయబడ్డారు, ఒక్కొక్కరికి నెలకు 6,000 స్టైఫండ్ లభిస్తుంది. ఎంపిక అయిన విద్యార్థులను ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.సరిత, సెక్రటరీ డా.కె.నిర్మలమ్మ అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఆర్.మాధవి, బి.రేష్మా పాల్గొన్నారు.

## నిర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనది

- కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నర్సులను సన్మానించిన జనసేనపార్టీ

పామిడి, మే 12 ప్రభాతార్త

నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనదని జనసేనపార్టీ నాయకులు కత్రిమల సుబ్బు, అడ్వకేట్ సతీష్ పేర్కొన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న నర్సులతో కేక్ కట్ చేయించిన జనసేనపార్టీ శ్రేణులు వారిని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య రంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అభినందనీయం అని తెలిపారు. రోగులకు చిరునవ్వుతో సేవలందిస్తున్న నర్సులు మానవత్వం, కరుణ, అంకితభావం కలయికకు మారుపేరుగా నిలుస్తుండటం గర్వించదగ్గ విషయం అన్నారు. అనంతరం నర్సులను జనసైనికులు ఘనంగా సన్మానించగా గత కొన్నేళ్ళుగా మేమంతా ఈ వృత్తిలో కొనసాగుతున్నామని మమ్మల్ని ఎవరూ గౌరవించకపోగా గుర్తించకపోవటం బాధాకరం అయినప్పటికీ విధులను అంకితభావంతో నిర్వర్తిస్తున్నామని ఈనేపద్యంలో జనసేనపార్టీ వారు మా సేవలను గుర్తించి సత్కరించటం మాకెంతో సంతోషాన్ని ఇస్తుందని నర్సులు తెలియజేయటం గమనార్హం. ఈకార్యక్రమంలో జనసేనపార్టీ ఉపాధ్యక్షులు శరత్, ప్రధాన కార్యదర్శులు జగదీష్, షేక్షావలి, నాయకులు వడ్డే రాము, సూర్య, ఖాజావలి, అంజి, రాజు, నర్సులు తదితరులు పాల్గొన్నారు.


నారాలోకేష్‌ను కలసిన శ్రీధర్‌బాబు

## నారాలోకేష్‌ను కలసిన అధికార ప్రతినిధి

బుక్కరాయసముద్రం మే 12 ప్రభాతవార్త

రాష్ట్ర విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ను అనంతపురంజిల్లా టిడిపి అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు సోమవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం శింగనమల నియోజకవర్గం అభివృద్ధి కొరకు చేపట్టవలసిన పనులగురించి, ప్రజా సమస్యలు, సంక్షేమపథకాలగురించి నారా లోకేష్ తో చర్చించినట్లు శ్రీధర్‌బాబు తెలిపారు.

## కల్లూరు గ్రామ సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన మాజీ సర్పంచ్ రాము..

గార్లదిన్నె మే 12ప్రభాత వార్త :


ఎమ్మెల్యే బండారు శ్రావణి కి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం..

గార్లదిన్నె మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నందు సోమవారం జిల్లా స్థాయి ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించారు.. అందులో భాగంగా కల్లూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాము, బొద్దుల వెంకటేష్ లు సంయుక్తంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి ని కలిసి కల్లూరు గ్రామానికి చెందిన పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు..

## కన్నుల పండువగా శ్రీ దొడ్డ ఓబులేసు నరశింహస్వామి లక్ష్మిదేవిల కళ్యాణోత్సం

- భక్తాదుల రద్దీతో కిటకిటలాడిన శ్రీ దొడ్డ ఓబులేసు నరశింహస్వామి దేవాలయం

పామిడి, మే 12 ప్రభాతవార్త


ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీ దొడ్డ ఓబులేసు నరశింహస్వామి లక్ష్మిదేవిల ఉత్సవ విగ్రహాలు

మండల పరిదిలోని ఓబుళాపురం గ్రామానికి సమీపాన ఉన్నటువంటి కొండపై వెలసిన శ్రీ దొడ్డ ఓబులేసు నరశింహస్వామి దేవాలయం నందు సోమవారం శ్రీ దొడ్డ ఓబులేసు నరశింహస్వామి లక్ష్మిదేవిల కళ్యాణోత్సవం వందలాది భక్తాదుల మధ్య కన్నుల పండువగా సాగింది. శ్రీ దొడ్డ ఓబులేసు నరశింహస్వామి లక్ష్మిదేవిల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రాలు వల్లిస్తూ శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవాన్ని చేపట్టారు. కళ్యాణోత్సవానికి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తాదులు ప్రత్యేక పూజలు చేపట్టి స్వాముల వారి కృపకు పాత్రులవుతూ తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం శ్రీ దొడ్డ ఓబులేసు నరశింహస్వామి లక్ష్మిదేవిల వారి ఉత్సవ విగ్రహాలతో ప్రాకారోత్సవం జరిపారు. శ్రీ దొడ్డ ఓబులేసు నరశింహస్వామి లక్ష్మిదేవిలను దర్శించుకునేందుకు వచ్చిన భక్తాదుల రద్దీతో దేవాలయ ప్రాంతం కిటకిటలాడింది. ఈకార్యక్రమంలో దేవాలయ అర్చకులు, కమిటీ నిర్వాహకులు, గ్రామస్థులు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.


శ్రీ దొడ్డ ఓబులేసు నరశింహస్వామి లక్ష్మిదేవిల కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## మర్తాడు గ్రామంలో ఉన్న మూడు చెరువులకు నీరు అందించాలని కలెక్టర్ కి వినతి...

గార్లదిన్నె మే 12ప్రభాత వార్త :


వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి విచ్చేసినటువంటి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ని ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో ఉన్న మూడు చెరువులకు నీరు అందించి రైతులుకు సకాలంలో నీరు అందిస్తే పంటలు పండుతాయని, అలాగే మర్తాడు క్రాస్ నుండి కోటంక గ్రామం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని, చీనే ప్రాసెసింగ్ యూనిట్ను ప్రారంభించాలని కలెక్టర్కు తెలియజేశారు. అలాగే సమస్యలు తెలియజేయడానికి వచ్చిన ప్రజలకు ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య, మండల కన్వీనర్ పాండు, మాజీ మండల కన్వీనర్ గోరుకటి వెంకటేష్, గోసల సుబ్బయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధి హామీ పథకం కింద కేనేరులో పూడికతీత

బుక్కరాయసముద్రం మే 12 ప్రభాతవార్త


భూమిపూజ నిర్వహిస్తున్న ఎంపీపీ2

పంచాయితీ పరిదిలోని మునలమ్మకట్ట సమీపంలో ఉన్న శ్రీ కాశీవిశాలాక్ష్మి సమేత శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయం సన్నిదిలో ఉన్న మెట్ల బావి పునరుద్ధరణ (కోనేరు) పూడిక తీత పనులకు ఉపాధి హామీ పథకం ద్వారా సోమవారం ఎంపీపీ దాసరి సునీత, ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగ ఎంపీపీ మాట్లడుతూ శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయం అతి పురాతనమైన దేవాలయం మహిమలుగల దేవాలయం భక్తుల కోరిన కోర్కెలుతీర్చు శ్రీ కాశీవిశ్వేశ్వరుడే కొలువై ఉన్నాడని భక్తుల ప్రగాడనమ్మకం. దేవాలయం సన్నిదిలో కోనేరునందు నీరు పుష్కలంగా ఉండేవి దేవాలయం వచ్చిన భక్తులు ఇక్కడే స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకొనేవారు, గత కొన్ని సంవత్సరాలుగా కోనేరు నీరు ఇంకిపోవడంతో కోనేరునందు నీరు నిల్వలేకుండపోయింది, పూడిక తీతపనులు చేపట్టాలని భూమిపూజ నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి వారితోపాటు బుల్లే నారాయణస్వామి, అర్చకులు రమణస్వామి, శివా, ఎపిఓ సుజాత, పిఆర్‌జె మద్దిలేటి, ఈసి శివరామక్రిష్ణ, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధికూలీలు పాల్గొన్నారు.

## పాలవేరు వీరనాగమ్మ అమ్మవారిని దర్శించుకున్న బోయ గిరిజమ్మ, గోరంట్ల మాధవ్


వీరనాగమ్మ అమ్మవారిని దర్శించుకున్న బోయ గిరిజమ్మ.

అనంతపురం రూరల్, మే 12 ప్రభాతవార్త



వీరనాగమ్మను దర్శించుకున్న గోరంట్ల మాధవ్

అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామంలో గల పాలవేరు వీరనాగమ్మ ఉత్సవాల్లో జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ పాల్గొన్నారు. వారికి గ్రామ సర్పంచ్ , స్థానిక వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున హాజరై స్వాగతం పలికారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలవేరు వీరనాగమ్మ ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని వారు ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు, స్థానిక వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చియ్యేడు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌లను బర్తరప్ చేయాలి

- జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ను కోరిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మార్నింగ్ కమిటీ సభ్యుడు.


కలెక్టర్కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, మే 12 ప్రభాతవార్త

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో నిందితుడు గా ఉన్న చియ్యేడు గ్రామ సర్పంచ్ గంగాధర్ రెడ్డి, ఉప సర్పంచ్ బి. చెన్నయ్య లను బర్తరఫ్ చేసి అరెస్ట్ చేసి రిమాండ్ పంపాలని, దళిత ప్రజా సంఘాలు మరియు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంత రూరల్ మండలం చియ్యేడు గ్రామ సర్పంచ్ టి. గంగాధర్ రెడ్డి, ఉప సర్పంచ్ బి. చెన్నయ్య లు గత కొన్ని సంవత్సరాలు గా గ్రామం లోని దళితులను వివక్షతకు గురిచేస్తూ, వారి జీవనోపాధికి అడ్డంకులు సృష్టిస్తూ అరాచకాలు చేస్తూ గ్రామంలోని దాదాపుగా 7 దళిత కుటుంబాలైన బూడిద చిన్న ఎల్లప్ప వీరి భార్య కదిరమ్మ ల మరణానికి కూడా సర్పంచ్, ఉప సర్పంచ్ కారణం అయ్యారనే విషయాలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఇందుకు సంబంధించి అనంతపురం రూరల్ మండలం డి.ఎస్.పి ని ఈ కుటుంబాలు పైన విచారణ అధికారిగా నియమించారు. విచారణ కోసం ఇంత వరకు ఆ కుటుంబాలను కలిసిన దాఖలాలు లేవని, ఈ సంవత్సరం మార్చి, 29 వ తేది చియ్యేడు గ్రామం లో దళిత రైతు బూడిద నాగేంద్ర కు చెందిన మామిడి తోటకు నిప్పు పెట్టడం జరిగింది. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఈ విషయం పైన పిర్యాదు చేయడం జరిగింది. పోలీస్ వారు సాక్ష్యాధారాలు పరిశీలించి సర్పంచ్ గంగాధర్ రెడ్డి, ఉప సర్పంచ్ చెన్నయ్య, నాగరాజు ల పైన వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు కావడం జరిగిందని, ఇలాంటి అట్రాసిటీ కేసులో ముద్దాయిలు గా ఉన్న సర్పంచ్, ఉప సర్పంచులు పదవులలో కొనసాగే అర్హత కోల్పోవడం జరిగిందని కావున వీరిని పదవులు నుంచి బర్తరఫ్ చేసి, వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ పంపించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇలాంటి వారు సమాజం లో ఉండటం నిమ్నజాతులవారికి, వారి జీవనానికి ఆటంకం అని వారు కలెక్టర్ ను కోరడంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించి మీ వినతిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు.

## కందుకూరు ప్రజలు ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలి.

- పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున.

అనంతపురం రూరల్, మే 12 ప్రభాతవార్త


ఆధార్ సెంటర్ ను పరిశీలిస్తున్న కార్యదర్శి మల్లికార్జున

అనంత రూరల్ మండలం కందుకూరు పంచాయితీలోని సచివాలయం లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నాలుగు రోజుపాటు ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్ర సౌకర్యాలను గ్రామ ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు గ్రామ పంచాయితీ కార్యదర్శి మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు పంచాయితీలో నివాసించే ప్రజలు నూతన ఆధార్ కార్డు నమోదుతో పాటు పేర్లు, చేర్పులు, మార్పుల కోసం ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో ప్రజలు ఈ అవకాశంనువినియోగించుకుని అధిక మంది తల్లులు వారి చిన్న పిల్లలకు నూతన ఆధార్ కార్డు తీయించుకోవడం జరగడంతో పాటు అనేక మంది వారి అడ్రస్, పేర్లలో చేర్పులు, మార్పులు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ ఆధార్ సెంటర్ ఏర్పాటు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఈ ఆధార్ కేంద్రం గ్రామ సచివాలయంలో నాలుగు రోజులు పాటు కొనసాడం జరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే పరిటాల సునీతకు, జిల్లా కలెక్టర్ కు , డిపిఒకు, ఎంపిడిఓకు ప్రజలందరు రుణపడింటారన్నారు.

## ఈ నెల 19 నుంచి 28 వరకు 10 సప్లిమెంటరీ పరీక్షలు

అనంతపురం న్యూటౌన్, మే 12 ప్రభాతవార్త

ఈ నెల 19 నుంచి 28 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి యం.ప్రసాద్‌బాబు, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ గోవింద్‌నాయక్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి విద్యార్థులు తమ హాల్ టికెట్లను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు లాగ్ ఇన్ ద్వారా లేదా వాట్సాప్ మన మిత్ర 9552300009 నెంబర్ ద్వారా లేదా జిల్లా పేరు, పాఠశాల పేరు, విద్యార్థుల పేరు, పుట్టిన తేదీల ద్వారా, వెబ్‌సైట్ నుంచి నేటి నుంచి (సోమవారం) పొందవచ్చునన్నారు.

